VISALAANDHRA, VIJAYAWADA-4 Phone 386 • • • Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 53 | విజయవాడ • 26-5-1965 బుధవారం | 4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 34.00	రు. 34.00
ఆరు నెలలు	15:50	17:00
మూడు నెలలు	7:75	8:50
ఒక నెల	2:65	2:90

మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా ?

మైసూరు రాష్ట్రమంతటా నానాటి తీవ్రతరమౌతున్న ఆహార సంక్షోభం

మునిసిపాలిటీలలో చట్టబద్ధ రేషనింగ్, గ్రామాలలో అనధికార రేషనింగ్ కోరుతూ కర్ణాటక కమ్యూనిస్టు సమితి తీర్మానం

బెంగుళూరు, మే 24

కమ్యూనిస్టుపార్టీ కర్ణాటక రాష్ట్ర సమితి నాలుగు రోజులుగా జరుపుతున్న సమావేశం నిన్నటితో ముగిసింది. రాష్ట్రంలో ఆహార పరిస్థితి చాలా తీవ్రంగా వుండడాన్ని ప్రభుత్వం దృష్టిపెట్టి రాష్ట్రంలోని మున్సిపాలిటీలన్నింటా చట్టబద్ధ రేషనింగునూ, గ్రామీణ ప్రాంతాలలో అనధికార రేషనింగునూ ప్రవేశపెట్టాలని సమితి కోరింది.

పరోక్ష తీర్మానంలో పాకిస్తాన్ దురాక్రమణను అణచి దేశరక్షణను సంపూర్ణ సమర్థవంతం చేయగలదని పార్టీ నమ్మిన చైనా అణుపేలుడు పాకిస్తాన్‌కు అందజేయడానికి సామ్రాజ్యవాదులు పన్నుతున్నారని చెప్పింది. పాకిస్తానుకు సమకూర్చుతున్న సైనిక సాయాన్ని ఖండించింది.

బ్రిటిషు ప్రభుత్వం తెస్తున్న కొత్త పన్నులకు ప్రభుత్వం లొంగరాదని, యథాపూర్వస్థితి నెలకొనేవరకూ కాల్పుల విరమణకు అంగీకరించరాదని తీర్మానం కోరుతూంది.

దిగుమతులను విడుదల చెయ్యాలనీ, కైళ్ళలో బ్లాక్‌మార్కెటింగు నిర్మూలించాలనీ, వాటి కుటుంబాలకు కళ్యాణమస్తు పథకాన్ని వర్తింపజేయాలనీ పరోక్ష తీర్మానం కోరింది.

పత్తర్యూత్ ప్రణాళిక నొకదానిని సమర్పించి ఆమోదించింది. అది ప్రాతిపదికగా రాష్ట్ర వ్యాప్తంగా అందోళన జరపడానికి పిలుపునిచ్చింది. దొంగ వివాదాలు, దొంగ వ్యాపారులమీద గట్టి తర్యాలు తీసుకోవాలనీ పరోక్షంగా ప్రణాళికలో రిమాండుచేసిన వారిలో ఒకరు.

తమిళ సాయానికై బీహార్ డిమాండు

పాట్నా, మే 24

రాష్ట్రంలో తలెత్తిన ఆహార సంక్షోభం మంచి బయటపడడానికి వెంటనే ఒకటిన్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సంపాదించిగా కేంద్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తూంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహే పత్రికలను కేంద్ర ఆహార మంత్రికి స్వయంగా తెలియపరచి వెంటనే సహాయం మంజూరుచేయవలసిందిగా కోరినట్లు తెలుస్తూంది.

కేంద్రం రాష్ట్రానికి సరుకులను సర్దుబాటుచేయకపోవడంచేత రాష్ట్రంలో ఆహార ధరలు పెరిగాయని అధికారులు అంటున్నారు.

ఆహార పరిస్థితి బాగున్నదట
శ్రీ సుబ్రహ్మణ్యం ఆత్మసంతృప్తి

మద్రాసు, మే 24

దేశంలో ఆహార పరిస్థితి మెరుగుపడుతూనే వున్నదంటూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేటక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

వారోయే నెలలు గడ్డునే అయినా నాపని సులువుగానే వెళ్ళదీయగల మనుకుంటున్నాను. విడుదు మారిగా దిక్కుతోచనదబోమనీ ఆయన అన్నారు.

ధాన్య సేకరణ విషయంలో కూడా దేశం మంచి పరిస్థితిలోనే వున్నదంటూ ఆంధ్ర, ఒరిస్సాలలో మాత్రం సేకరణ కొంచెం తగ్గిందన్నారు. అయితే త్వరలోనే దానిని సవరించగలమన్నారు. ఈ ఏడాది ఆశపడుతూన్న ఆంధ్ర మంచి 8 లక్షల టన్నులూ, ఒరిస్సా నుంచి రెండున్నర లక్షల టన్నులూ సేకరించవలసి వుంటుందన్నారు. ఇంతవరకు ఆంధ్ర మూడున్నర లక్షల టన్నులూ, ఒరిస్సా ఒకటిన్నర లక్షలూ మాత్రమే సేకరించింది, మద్రాసు 5 లక్షల టన్నులు సేకరించి తన గమ్యాన్ని చేరింది అన్నారు.

కొత్త గోదాములను నిర్మించడమూ, ఇప్పటున్న వాటిస్థానాలు చెడకుండా కాపాడడమూ విషయం పరిశీలిస్తున్నా మన్నారు.

అమెరికా నుంచి బియ్యం కొనుగోలు

న్యూఢిల్లీ, మే 24

అమెరికన్ సరఫరా చార్లనుంచి 4,15,988 కాండ్లు విడువగల బియ్యం కొనుక్కొనేందుకు అమెరికా ఇండియాకు అనుమతి నిచ్చింది.

ఈ అనుమతి ప్రకారం ఏ. ఎల్. 480 క్రింద 38000 టన్నుల బియ్యాన్ని ఇండియా తీసుకోవచ్చు

శ్రీ సంజీవరెడ్డి మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, మే 25

కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడుదయం విమానంలో మాస్కోకు బయలుదేరారు.

వీరు 26 రోజులపాటు సోవియటులోనూ మరి అయిదు యూరపియను దేశాలలోనూ పర్యటిస్తున్నారు. కొత్త ఉక్కు కర్మాగారాల నిర్మాణానికి, నాలా రోజు మంచి బొగ్గు తవ్వకంలో సహకరించేందుకూ గల అవకాశాలను వారు అయా దేశాలతో సంప్రదించడానికై వెళుతున్నారు.

వీరు మాస్కాలో జూన్ 1 వ తేదీ వరకూ వుంటారు. అక్కడినుంచి లండన్ వెళ్ళి పారీసులోనూ వుంటారు. (జూన్ 16)

ఈ రెండురోజుల్లోగా వీరు పత్రిక అర్మనీలోని కొలోన్, పారిస్, వార్సా నెపంలకు కూడా వెళతారు.

తిరిగి న్యూఢిల్లీకి జూన్ 29 వ తేదీ వస్తుంటారు. ఉక్కుశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ కె.పి. మాడప్ప వారి వెంటవెళుతున్నారు.

త్రిలియస్, టోకో ఉక్కుకర్మాగారాలకివ్వ సాయం గురించి మాట్లాడడమే గాకుండా శ్రీ రెడ్డి సోవియట్ అధికారులతో ఈ కర్మాగారాలకు సరఫరా చేయగలిగేటట్లు ఇనుము గనులనూ, బొగ్గు గనులనూ వృద్ధి సరవడం గురించి కూడా సంప్రదించనట్లు అనుపడుతుంది.

తూర్పు సరిహద్దులో భారీ ఎత్తున పాక్ సైనిక కేంద్రీకరణ

తూర్పుపాకిస్తాన్‌కు ఫిరంగిదళాలతరలింపు

షిల్లాంగ్, మే 24

తూర్పు సరిహద్దుల్లో పాకిస్తాన్ భారీ ఎత్తున సైన్యాన్ని కేంద్రీకరించిందని అధికార వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్ నుండి తూర్పుపాకిస్తాన్‌కు విమానాలలోనూ, సముద్ర మార్గాలలోనూ అదనపు సైనిక బలగాలను చేరవేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ సైనిక దళాలలో ఎక్కువ సంఖ్యలో సిరంగ్ దళాలను తరలిస్తున్నారు. వీటిని సరిహద్దుల్లో ప్రస్తుతమున్న పైపిరట్టాలా స్థానంలో (ప్రదేశ్, పెడకాళ్ళు) అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని త్రిపురా, కచార్, ఖాసీ, జయంతియా కొండలు, కాచ్గా కొండల ఎడుగునూ, తూర్పు పాకిస్తాన్ పశ్చిమ బెంగాల్ సరిహద్దులలో పాకిస్తాన్ యుద్ధ తరహా తర్యలను కొనసాగిస్తున్న కీలక ప్రాంతాలలోనూ వీరిని ఉపయోగిస్తారు.

తూర్పు పాకిస్తాన్‌లో సైనిక దళాలను ఇటీవల రెట్టింపు చేశారని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. ఇంతకుముందు పాకిస్తాన్‌కు ఒకేఒక డివిజన్ పోరాటదళంవుంది. దీనికి సమానంగా తూర్పు పాకిస్తాన్‌లో రైఫిల్ దళం వుంది. పాకిస్తాన్ పోరాటదళం డివిజన్‌లో అదనపు సహాయదళాలు దాదాపు 20 వేలమంది సైనికులున్నారు.

లాతిల్లా - దుమబారీ రంగంలో భారీకాల్పులు

లాతిల్లా-దుమబారీ రంగంలో నిన్నటి రోజున పాక్ సైనికులు భారీ ఎత్తున కాల్పులు కొనసాగించారని ప్రభుత్వ ప్రతినిధి నేడు చెప్పారు.

ఖర్గరక్షణకు అనుకూలమైనప్రదేశాలు బ్రిటిషు పరిపాలనలో ఎడుగు కాల్పులు జరిపారు.

ఈ ప్రాంతంలో గత మూడు వారాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న కాల్పుల పరిరంగా ఉభయపక్షాలకు పక్షాలు నష్టాలున్నాయి. అయితే పక్షాలు ఏమేరకు జరిగింది అన్నది సైన్య సంఖ్య తెలియదని ప్రతినిధి తెల్పారు.

అయితే 20 మందిపైగా పాక్ సైనికులు మరణించి వుంటారని, దీనికి రెట్టింపుమంది క్షతగాత్రులై వుంటారని అయన అన్నారు.

భద్రతా సంఘంలో అమెరికా వెనుకంజ

డొమినికన్ రిపబ్లిక్‌లో సైనికజోక్యాన్ని కొనసాగించే సమస్యపై

న్యూయార్క్, మే 25

డొమినికన్ రిపబ్లిక్‌లో శాంతి కాపాడే ప్రధాన బాధ్యత అమెరికన్ రాజ్యాలదేనని వక్కాణిస్తూ అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ శుక్రవారం సంఘంలో మొన్న ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇప్పుడు ఉపసంహరించు కున్నారు.

మారిన పరిస్థితులు దృష్ట్యా ఆ తీర్మానం అవసరం తీరిపోయిందని స్టీవెన్‌సన్ అన్నారు.

అయితే ఆ తీర్మానం ఓడిపోవడం కాయమని, అందుచే ఓట్లకంటే ఎక్కువ ఆ తీర్మానానికి ఆమోదకరంగా పడబోవని తేరిపరంగనే అమెరికా తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నట్లు పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి తెలుపుతున్నాడు.

అమెరికా తీర్మానాన్ని ఫ్రాన్స్ తీవ్రంగా వ్యతిరేకించింది.

ఇది ఇలా వుండగా డొమినికన్ రిపబ్లిక్‌లో ఇరు పక్షాలమధ్య ఐక్యత సాధించి, కాల్పుల విరమణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నాయి.

శాంతో డొమింగోలో పోరాట విరమణ అమలు జరుగుతున్నది. ఆ నగరానికి ఆహార పదార్థాల సరఫరా తిరిగి ప్రారంభమైంది.

అమెరికన్ రాజ్యాల సంస్థ ఏర్పాటు చేసిన ఉమ్మడి సైన్యం ఆ నగరంలో శాంతి, భద్రత రక్షణ బాధ్యతలను స్వీకరిస్తున్నది.

డొమినికన్ రిపబ్లిక్ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. ప్రభుత్వోద్యోగులకు జీతాలివ్వడానికి ప్రభుత్వ ధనాగారంలో డబ్బు లేదు.

డొమినికన్‌పై అమెరికా వైఖరి
రష్యా విమర్శ

బరావ, మే 25

డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికా సేనలు వుండటం ఏ వ్యాయపూర్వక ప్రభుత్వ సమర్థనీయమో తెలుపవలసిందిగా భద్రతా సంఘంలో సోవియట్ ప్రతినిధి పెడరింకో అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్‌ను సూటిగా ప్రశ్నించాడు.

ఎన్ని తుపాకీల్లు తగిలించుకొన్నప్పటికీ అమెరికన్ దౌర్జన్యకాండం మారదో దని అయన అమెరికాను విమర్శించాడు.

డొమినికన్ రిపబ్లిక్‌నుంచి అమెరికన్ సేనలు తక్షణం వైదొలగాలని పెడరెంకో డిమాండ్ చేశాడు.

పాక్-భారత సెక్టర్ కమాండర్ల సమావేశం

కలకత్తా, మే 24

పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసు సెక్టర్ కమాండర్లు తూర్పుపాకిస్తాన్ సెక్టర్ కమాండర్లు తీస్‌బిగావద్ద త్వరలో సమావేశం అవనున్నారు. తీస్‌బిగా ప్రాంతంలో అన్ని కాలాలకు ఉపయోగపడే రోడ్డులను నిర్మించడాన్ని గురించి యీ సెక్టర్ కమాండర్ల సమావేశంలో సంప్రతింపులు జరుపుతారు.

మెట్రిక్ పద్ధతి పాటించడానికి బ్రిటన్ నిర్ణయం

లండన్, మే 24

కొలతలు, తూకాల విషయంలో మెట్రిక్ పద్ధతిని పాటించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చేళ్ళకాలంలో ఈ మార్పును క్రమంగా ప్రవేశపెడతారు. కామన్స్‌సభలో బ్రిటిషు వాణిజ్య మంత్రి జార్జ్ థామ్సన్ శుక్రవారం ప్రకటించారు.

కచ్ సమస్యను ఇప్పట్లో తేల్చరా ?
రావల్పిండిలోని అభిజ్ఞ వర్గాల భావన

రావల్పిండి, మే 24

కచ్‌రాన్ ప్రాంతంలో యుద్ధ విరమణ విషయమై బ్రిటన్ సాగిస్తున్న మధ్యవర్తిత్వం ఇప్పట్లో తేలదేమని ఇక్కడ అభిజ్ఞ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటిష్ యుద్ధ విరమణ ప్రతిపాదనలపై పాక్ ప్రభుత్వ ప్రతినిధులతో బ్రిటిషు దౌత్య ప్రతినిధులు నేడు చర్చించారు. ఈ చర్చలు తిరిగి బుధవారంనాడు ప్రారంభం కాగలవని

ఎవరెస్ట్ శిఖర విజేతలకు సోవియట్ అభినందనలు

శిఖరంపై బుద్ధవిగ్రహాన్ని తొలి భారతీయ జట్టు నిక్షేపించిన వైనం

న్యూఢిల్లీ, మే 24

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడంలో విజయం సాధించిన భారతీయ దళం, శిఖరాగ్రంపై బుద్ధుని విగ్రహాన్ని కొన్ని వెండి నాణాలను నిక్షేపించింది. గత గురువారం 29028 అడుగులున్న యీ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కినవ్వరు నవాంగుగోంబూ తన మేనమామ, ప్రవరమాంగ యెవరెస్టు శిఖరాన్ని అధిరోహించినవారు అయిన టెన్సింగ్ యిచ్చిన బుద్ధుని విగ్రహాన్ని శిఖరంపై వుంచారు. నవాంగుగోంబు తల్లి యిచ్చిన వెండి నాణాలను, భార్య యిచ్చిన చేతిరుమాలును శిఖరంపై వుంచారు.

సోవియట్ అభినందనలు

భారతీయ పర్వతారోహక దళాన్ని సోవియట్ పర్వతారోహక సంస్థవారు అభినందించారు.

మాస్కోలో యీ నెల 21 వ తారీఖున జరిగిన సమావేశంలో ఈ సంస్థవారు తమ అభినందనలు తెలియచేస్తూ, హిమాలయా శిఖరాలను అధిరోహణా దక్షతలో భారతదేశం మహా జ్వలమైనదక్షతను సాధించినందుకు స్నేహితులైన సోవియట్ పర్వతారోహక బృందంతోటి సంతోషిస్తూందని అన్నారు.

ఈ సందేశాన్ని టాస్ విడుదలచేసింది.

అమెరికా అభినందనలు

ఎవరెస్టు శిఖరాన్నిఅధిరోహించిన భారతీయ దళాన్ని అభినందిస్తూ అమెరికా అల్పైన్ క్లబ్ న్యూయార్కువారు ఒక సందేశాన్ని పంపించారు. లండన్‌లోవున్న భారతీయ హైకమిషనర్ శ్రీ జీకాడ్ మెహతా, పాటియాలా మహారాజా శ్రీయా దవీంద్రసింగ్‌లుకూడా తమ అభినందనలు తెలియచేశారు.

మాస్కోలో శిఖరాన్ని అధిరోహించిన భారతీయ దళాన్ని అభినందిస్తూ అమెరికా అల్పైన్ క్లబ్ న్యూయార్కువారు ఒక సందేశాన్ని పంపించారు. లండన్‌లోవున్న భారతీయ హైకమిషనర్ శ్రీ జీకాడ్ మెహతా, పాటియాలా మహారాజా శ్రీయా దవీంద్రసింగ్‌లుకూడా తమ అభినందనలు తెలియచేశారు.

మాస్కోలో శిఖరాన్ని అధిరోహించిన భారతీయ దళాన్ని అభినందిస్తూ అమెరికా అల్పైన్ క్లబ్ న్యూయార్కువారు ఒక సందేశాన్ని పంపించారు. లండన్‌లోవున్న భారతీయ హైకమిషనర్ శ్రీ జీకాడ్ మెహతా, పాటియాలా మహారాజా శ్రీయా దవీంద్రసింగ్‌లుకూడా తమ అభినందనలు తెలియచేశారు.

అమెరికా పాశవిక చర్యకు వియత్నామ్ పసిపాపల బలి

హనోయ్, మే 24

అమెరికా యుద్ధ విమానాలు ఉత్తర వియత్నామ్‌లో అనువత్రి, పాకలాం, మార్కెట్, ప్రాంతాలైన బాంబులు వేసిన పరిణామంగా స్త్రీలు, పిల్లలతోసహా 78 మంది మరణించడం గాని, గాయపడటంగాని జరిగిందని 'నవచైనా' వార్తా సంస్థ ప్రకటించింది.

దక్షిణవియత్నాంలో రైల్వే వంతెనల కూల్చివేత
వియట్‌కాంగ్ విజయం

సైగాన్, మే 24

దక్షిణ వియత్నామ్‌లో ప్రధాన రైల్వే మార్గంపై నాలుగు పెద్ద వంతెనలను, రెండు చిన్న వంతెనలను వియట్ కాంగ్ గెరిల్లాలు నేడు కూల్చివేశారు.

సైగాన్‌కు తూర్పుగా 80 మైళ్ళ దూరంలోవున్న దానంగ్‌కు, అక్కడకు 60 మైళ్ళ ఉత్తరానవున్న హ్యూ పట్టణానికి మధ్యగల రైళ్ళ రాకపోకలకు దీనివల్ల విఘాతం ఏర్పడింది.

హ్యూ నగరం దక్షిణ వియత్నామ్‌లోని మూడవ పెద్దనగరం. ఆ నగరానికి చేరవలసిన సరకులన్నిటి యింపుమీదుగా ఈ రైలుమార్గం మీదుగానే పోవలసి వున్నది.

ఈ రైలు మార్గాన్ని పునరుద్ధరించడానికి, శ్రీ లంకార్మికులు పై పనికావలసిన్రక్రంతా పనిచేస్తున్నారు.

దక్షిణ వియత్నాం:

గెరిల్లాలచే రైల్వే వంతెనల ధ్వంసం

అమెరికా సైనిక సలహాదార్లతోసహా పెక్కుమంది సైనికులవధ

డానాంగ్, మే 24

దక్షిణ వియత్నాంలో ప్రధానమైన ఉత్తర దక్షిణరైల్వేమార్గంలోని మూడు రైల్వే వంతెనలను, రెండు కల్వర్టులను వియట్‌కాంగ్ గెరిల్లాలు నేడు ధ్వంసించారు.

దక్షిణ వియత్నాంలో ఉత్తరప్రాంతంలోని నగరాలైన డానాంగ్, హ్యూ నగరాలను కలిపే రైలుమార్గం 60 మైళ్ళ పొడవునా నాలుగు ప్రేలుళ్ళు సంభవించాయని ఇక్కడకి అందిన మొదటి వర్తమానం తెలుపుతున్నది. ఈ నగరంలో ఉత్తర వియత్నాం సరిహద్దుకు 60మైళ్ళదూరంలో వున్నాయి.

సైగాన్ సైనికుల వధ

సైగాన్‌కు నైరుతిదూరంగా 150 మైళ్ళ దూరంలో వియట్‌కాంగ్ గెరిల్లాలు నిన్న రాత్రి సైగాన్ ప్రభుత్వ సైనికులను దుర్గుమట్టి ఒక అమెరికా సలహాదారునూ, 36 మంది ప్రభుత్వ సైనికులనూ హతమార్చారని నేడు సైగాన్‌లో ప్రకటించారు.

వీరేగాక మరొక అమెరికా సైనిక సలహాదారుకూడా కనిపించడంలేదని, 42 మంది సైనికులు గాయపడ్డారని మరో 24 మంది సైనికులు కనిపించడంలేదని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

దక్షిణ వియత్నాం సైనిక సచివాలం ఉల్లా ప్రధాన కేంద్రమైన రాయ్‌విన్‌కు వస్తూ వుండగా వియట్‌కాంగ్ గెరిల్లాలు దాడి చేశారు.

ఇదే సమయంలో వియట్‌కాంగ్ గెరిల్లాలు రాయ్‌విన్ నగరంపై కూడా దాడి చేశారు. అయితే దీనిని త్రిప్పి కొట్టడం జరిగిందని చెప్పారు.

ఈ ప్రాంతానికి హటూ హుటిని అమెరికన్ హెలికాప్టర్లను తరలించారు.

ఈ ప్రాంతానికి మరొక రేంజర్ బెటాలియన్‌ను కూడా పంపారని బట్టి వాతావరణం ప్రతికూలంగా వున్నందున అది అక్కడకు చేరలేదని అంటున్నారు.

రైల్వే బ్రిడ్జిలను పేల్చివేసిన తరువాత ఆ ప్రాంతానికి డి. వియత్నామ్‌పై పికులుమపంపారు. వీరు ఈ ప్రాంతంలో నలుగురు గెరిల్లాలను చంపారని 13 అయిదారాలతోసహా ఐదుగురిని పట్టుకొన్నారని చెబుతున్నారు. ఈవందర్భంగా 30 మంది అనుమానితులను అరెస్టు చేసినట్లు పైనిక వార్తలు తెలుపుతున్నాయి.

బొలీవియా గనులపై సేనల ముట్టడి

కార్మికులపై ప్రభుత్వసేనల అగ్నివర్షం

లాపాజ్, మే 25

బొలీవియాలో పాయుపలైన కార్మికులు అదీనంలోవున్న ప్రభుత్వ గనులను ఆక్రమించుకొనడానికి పైనిక ప్రభుత్వం తన పదాతి, పై మానిక బలాలను ప్రయోగించింది.

రాజధాని నగరం లాపాజ్‌కు 12 మైళ్ళ దూరంలో వున్న మిల్లునీ గనిని ఆక్రమించుకొనడానికి తీవ్రమైన పోరాటం సాగిందవలసి వచ్చింది.

ఈ పోరాటంలో మృతుల సంఖ్య, గాయపడినవారి సంఖ్య ఎంతో జరుగుతూ వివరాలు అందలేదు.

బొలీవియా మాజీ ఉపాధ్యక్షుడు, కార్మిక నాయకులు జాన్ లెచిన్ ఓట్వెండోను ప్రభుత్వం దేశ బహిష్కారం కావించడంతో, గత వారం రోజులుగా దేశ మంతటా తిరుగుబాటుజరగడం, ప్రదర్శనలు, సార్వత్రికసమ్మె సాగుచున్న విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

బొలీవియా యుద్ధ విమానాలు కార్మికులపై అగ్నివర్షం కురిపిస్తున్నవి. కార్మికుల అదీనంలోవున్న గనులన్నింటిని ఆక్రమించుకోవడానికి పైన్యాలు తరలించబడ్డాయి.

తొలి వార్త

లాపాజ్, మే 24

బొలీవియాలో గనులను స్వాధీనం చేసుకొనవలసినదిగా ప్రస్తుతం బొలీవియాను పరిపాలిస్తున్న పైనిక ముఠా సైన్యాన్ని ఆదేశించింది.

పరిశ్రమలలో పైనిక జోక్యానికి ఆదేశం దడం ఇదే ప్రథమం.

బొలీవియాలో గనులను కార్మికులుస్వాధీనం చేసుకొని ఉన్న విషయం పాఠకులకు విదితమే. కార్మిక నాయకులు జాన్‌లెచిన్ ఓట్వెండోను దేశబహిష్కారంచేస్తూ ప్రభుత్వం దేశ బహిష్కారం కావించడంతో, గత వారం రోజులుగా దేశ మంతటా తిరుగుబాటుజరగడం, ప్రదర్శనలు, సార్వత్రిక సమ్మె సాగుచున్న విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

ప్రభుత్వ పైనికులు గనుల ప్రాంతాన్ని చుట్టుముట్టి కార్మికులపై కాల్పులు కొనసాగిస్తున్నారు. ఈ పోరాటంలో ఇప్పటికి కనీసం 5 గురు మరణించారు, 36 మంది గాయపడ్డారు.

బెల్జియమ్ ఎన్నికల ఫలితాలు

బ్రస్సెల్స్, మే 24

బెల్జియమ్‌లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో సోషలిస్టులు 20 స్థానాలను, మిశ్రమ ప్రభుత్వంలోని రెండవ పక్షమైన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ 10 స్థానాలను కోల్పోయాయి.

సోషలిస్టు, క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీల మిశ్రమ ప్రభుత్వం రాజీనామా యిచ్చింది.

కాగా, ప్రీడమ్ అండ్ ప్రోగ్రెస్ పార్టీ 26 స్థానాలను అదనంగా గెల్చుకొన్నది.

రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరుగా శ్రీ అడార్కర్

న్యూఢిల్లీ, మే 24

అయిదు సంవత్సరాలపాటు రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరుగా అర్థశాస్త్ర డిప్యూటీ కార్యదర్శి శ్రీ వి. ఎస్. అడార్కర్‌ను నియమించారు. జూన్ నెలలో తీయిన పదవదనిని స్వీకరిస్తాడు.

పోయిన జీవం: పోసిన ప్రాణం
ఇటలీలో వైద్యులు సాధించిన విజయం

రోమ్, మే 24

జీవం కోల్పోయి, మాతృగర్భంనుంచి బయటపడిన పసిపాపకు, రెండు గంటల సమ్మట ఇటలీలో వైద్యులు తిరిగి ప్రాణం పోశారు.

నిండు గర్భవతి తుది శ్వాస విడిచిన 20 నిముషాలకు అంబులెన్సులో కొనిరా బడింది. డాక్టరు వెంటనే అపరేట్ చేసి ఆమె గర్భంలోని పసిపాపను బయటకు తీశారు. అయితే, ఆ పసిపాప అప్పటికే ప్రాణం కోల్పోయింది

అప్పుడుడాక్టరుయంత్రపరికరాల సహాయంతో, ప్రాణవాయువును ఆ పసిపాప ఊపిరితిత్తులలోకిపంపించి, కృత్రిమమైన శ్వాసకల్పించి, రెండుగంటల అనంతరం ఆ పసిపాపకు తిరిగి ప్రాణం పోయడంలో కృతకృత్యుడు కాగలిగారు.

13 ప్రాణాలు తీసిన గ్లుకోజ్ ఇంజక్షన్‌లు
తయారుచేసిన కంపెనీ వారికి జైలు శిక్షలు

బరోడా, మే 24

1962 డిసెంబరులో గుజరాత్‌లో 13మంది రోగులు గ్లుకోజ్ ఇంజక్షన్‌లు యివ్వడంలో మృతిచెందారు. ఈ గ్లుకోజ్ ఇంజక్షన్లనుతయారు చేశారన్న నేరంపై "శనిటాస్" అనే స్థానిక మందుల కంపెనీలోని ముగ్గురు పనివారికి నే డిక్కడ కఠిన జైలు శిక్షలు, జరిమానాలు విధించారు. కంపేనీకి ప్రత్యేకంగా రు. 6000 జరిమానా విధించారు.

ఢిల్లీలోప్రదర్శనలపై నిషేధం

న్యూఢిల్లీ, మే 24

రాజధానిలో [illegible] నిషేధించుట ఆదేశాలు విధించబడ్డాయి. ఈ నిషేధం రేపటినుండి 15 రోజులపాటు అమలులో వుంటుంది.

అమెరికా ఉపగ్రహ ప్రయోగం

వాషింగ్టన్, మే 25

చిన్న చిన్న ఉల్కలను పరీక్షించే నిమిత్తం అమెరికావారు ఒకఉపగ్రహాన్నిప్రయోగించింది.

రష్యా విధానాలకు చైనా వక్రభాష్యం

ఆల్జీర్స్ సభలోసోవియట్‌కు స్థానం కూడదంటూ నవచైనా వార్తాసంస్థ ప్రచారం

కొలంబో, మే 25

ఆల్జీర్స్‌లో జరుగనున్న ఆసియా-ఆఫ్రికా రాజ్యాల మహాసభకు సోవియట్ యూనియన్ ఆహ్వానించటం ప్రమాదకరమని చైనా ప్రభుత్వం బాహాటమైన ప్రచారాన్నిప్రారంభించింది.

ఆల్జీర్ మహాసభ పూర్వరంగానికి సంబంధించిన సమాచారం ఆంటూ నవ చైనా వార్తా సంస్థ సింహళంలో పంచిపెడుతున్న వ్యాఖ్యాన రూపంలో ఈ ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఆల్జీర్స్ మహాసభ లక్ష్యాల పాలనకు ప్రమాదకరమని భావించడం ద్వారా, సోవియట్ నాయకులు ఆసియా ఆఫ్రికన్ రాజ్యాల మహాసభ పురాణంలో ఎసగుపెట్టి జూస్తున్నారని నవచైనా వార్తాసంస్థ జారీచేసిన ఒక వ్యాసంలో ఆరోపించారు.

ప్రమంచ శాంతిని గురించి వక్కాణించుతమంటే, నిజానికి సామ్రాజ్యవాద, వలస విధాన వ్యతిరేకతను నిస్సారం చేయడమేమి, జాతీయ విమోచనోద్యమాలకు తగినంతగా తోడ్పాటు ఇవ్వకపోవడమేమి అని ఆ వార్తా సంస్థ వాదిస్తున్నది.

సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న తప్పుడు విధానాన్ని ఆసియా, ఆఫ్రికాదేశాలు అమోదించడంకల్ల అని ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

బ్యాంకులు జాతీయం చేయాలని డిమాండ్
హైద్రాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల 8 వ మహాసభ ముగింపు

హైదరాబాద్, మే 24

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ 8 వ మహాసభ ఇక్కడ నిన్న రాత్రితో ముగిసింది. బ్యాంకుల జాతీయం చేయాలని సమావేశం డిమాండు చేసింది.

దేశంలో ప్రజాభిప్రాయం అంతకంతకు బ్యాంకుల జాతీయకరణకు అనుకూలంగా బలపడుతున్నందుకు హరం తెలుపుతూ, తమ సంఘం దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం బ్యాంకులను జాతీయం చేయాలని పదేపదే కోరుతున్నదనీ, ప్రభుత్వం వెంటనే బ్యాంకులను జాతీయం చేయాలనీ కోరింది.

రిజర్వుబ్యాంకు హైదరాబాద్‌లో ఎక్స్ఛేంజి కంట్రోల్ తెరవడం పరిశ్రమలు, వ్యాపారాల అభివృద్ధికి అత్యవసరమనీ, ప్రస్తుతం విదేశీ మారకంకావలసినప్పుడు రిజర్వుబ్యాంకు ముద్రాంకిత అప్లికేషన్ ద్వారా పరిశీలనకు పంపవలసి వస్తున్నదనీ, వేరొక తీర్మానం చేశారు.

పారిశ్రామిక తగాదాల చట్టంలోని 'వర్క్‌మెన్' అనే పదాని కివ్వబడ్డ నిర్వచనాన్ని మార్చాలని సమావేశం వేరొక తీర్మానంలో కోరింది. వచ్చేళ్ళ ఈ మధ్య జీతాలు పెంచడం, రూపాయి విలువ వివరీతంగా పడిపోవడం దృష్ట్యా 'వర్క్‌మెన్' అనే పదం రోజుకు రూపాయల వరకు జీతం తెచ్చుకొనేవారికిగాక వేయి రూపాయలవరకూ తెచ్చుకొనేవారికి వర్తించేటట్లు సవరించాలని కోరాయి.

ఆంధ్ర బ్యాంకు శ్రీ గణపతి మీద జరిపిస్తున్నదాన్ని ఖండిస్తూ వారిని తిరిగి చేర్చుకొని ఉద్యోగ భద్రతాన్ని సంపూర్ణంగా కలిగించాలని వేరొక తీర్మానంలో కోరాయి.

శ్రీ రాజ్‌బహదూర్‌గౌడ్, శ్రీ సుందరరావు గార్లు ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తిరిగి ఎన్నుకోబడ్డారు.

ఉపసంహారం వాణీ ట్యుటోరియల్ కాలేజీ

ఉపసమూహ ఈనెల 19 న తీరువరం హిందీ ప్రచార సమితి ఆధ్వర్యములో ఉచిత హిందీ తరగతులు నిర్వహించబడినవి

విశాలాంధ్ర

భాషా సమస్య

భాషా సమస్యపై కేంద్రమంత్రి వర్గం ఆమోదించినపథకంలోని అంశాలను పరిశీలిస్తే ప్రభుత్వం ఈ సమస్యపై తిరిగి వెనుకడుగు వేస్తున్నట్లు స్పష్టమౌతుంది.

ఈ పథకంలోని ముఖ్యాంశాలివి:

హిందీ యేతర ప్రాంతాలకు చెందిన అన్ని శాసనసభలు, భారత పార్లమెంటులో మూడింట రెండువంతులు మెజారిటీ, ఆమోదించేవరకు, హిందీయేతర రాష్ట్రాలతో, కేంద్రమూ, హిందీరాష్ట్రాలు ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ ఉండాలి.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలన్నీ ఇంగ్లీషులోనే కొనసాగాలి

త్రిభాషాసూత్రాన్ని అన్నిరాష్ట్రాలు కచ్చితంగా అమలు పరచాలి.

అధికార భాషా హోదానుండి ఇంగ్లీషును వెన్వెంటనే తొగించి, హిందీని ప్రవేశపెట్టే తొందరపాటును కేంద్రం కొంతవరకు వదలుకున్నట్లు పై తీర్మానం ద్వారా తోడవడుతున్నా, భాషా సమస్య సమగ్ర పరిష్కారానికి మాత్రం ఈ సూచనలు తోడ్పడవు.

ప్రాంతీయ భాషలను సమగ్రంగా అభివృద్ధి పరచేందుకు కేంద్రం ఒక పథకాన్నిరూపొందించి అమలు జరపడమూ, కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో ఏటక్కరాష్ట్రానికిగాని అన్యాయం కలగకుండా చూడటం, ఈ రెండూ భాషా వివాదం సమగ్ర పరిష్కారానికి మార్గాలు.

ఇందుకుగాను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కోటా పద్ధతి, అన్ని భాషలలోనూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ, పార్లమెంటు చర్చలు అన్ని ప్రాంతీయ భాషలలో జరిగే ఏర్పాటు, ఈ మూడు చర్యలూ అత్యవసరం

మార్చినెల మొదటివారంలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గం, పై మూడు అంశాలలో, మొదటి రెంటికీ దాదాపు ఆమోదముద్రవేసింది.

వివిధ శాస్త్రాలకు చెందిన విద్యావేత్తలు ప్రమేయుడు, ప్రజాతంత్రవాదులు పై సూచనలన్నిటినీ ఇదివరకే బలపరచి వున్నారు.

కాగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలోగడ కాంగ్రెసు కార్యవర్గం చేసిన సూచనలనుకూడా వదలివేసి, ఇంగ్లీషులోనే మరికొంతకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ అను రెండు అంశాలను మాత్రం అంగీకరించింది.

ఈ సంవత్సరం జనవరి 26 కు పూర్వమున్న పరిస్థితే మరికొంతకాలం కొనసాగుతుందన్నమాట.

హిందీ యేతర ప్రాంతాలలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరగాలనే మాదనైతే ఉన్నదికాని, కేంద్రానికి హిందీ రాష్ట్రాలకు మధ్యజరిగే ఉత్తర ప్రత్యుత్తరాల విషయమై ఎట్టి ప్రస్తావన లేదు. కనుక హిందీ రాష్ట్రాలు ఇంగ్లీషును వెన్వెంటనే తొలగించి, కేంద్రంతో హిందీలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవచ్చునన్న భావం కలుగుతున్నది

ఇలా జరిగినట్లయితే, హిందీ రాష్ట్రాలలోనూ, కేంద్ర ప్రభుత్వంలోనూ, ప్రస్తుతం పనిచేస్తున్న హిందీయేతరప్రాంతాల ఉద్యోగులకు ఇబ్బందులు కలుగవచ్చు కనుక ఈ మార్పుకూడా క్రమబద్ధంగా జరిగేటట్లు చూడాలి.

ఇంగ్లీషుస్థానాన్ని హిందీ ఆక్రమించటమా, లేదా? ఎంత త్వరగా ఈ మార్పు జరగాలి-అనే ప్రాతిపదికపైనవే కేంద్రం భాషా వివాదాన్ని పరిష్కరించ జూస్తున్నదిగాని ప్రాంతీయభాషలను, అభివృద్ధి చేయాలనే దృష్టే కనవడదు మాటమాత్రం అవిషయం చెప్పినా, అందుకుగాను నిర్దిష్టంగా తీసుకుంటున్న చర్యలేవీ లేవు.

ఈ విషచక్రం నుండి బైటపడితేనే భాషాసమస్యకు పరిష్కారం లభిస్తుంది.

పార్లమెంటులోనూ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలోనూ, అన్ని ప్రాంతీయ భాషలకు స్థానం కల్పించడం ఇందుకు తొలి చర్య. కనీస చర్య కూడా

ఈ మార్పు అసాధ్యమైన దేమీ కాదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి పొందించిన ఈ రోజులలో పార్లమెంటు చర్చలను ఒకే సమయంలో అన్ని భాషలలోకి తర్జుమా చేయించటం కష్టసాధ్యం కాదు

భాషా సమస్యపై జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగిన అందోళన చలరిపోయిందికదా? కనుక ఇంగ్లీషును మరికొంత కాలం కొనసాగిస్తామనే హామీతో ఈ సమస్య నిక పక్కకు నెట్టవచ్చునని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుంది

ఈ ధోరణి పూర్తిగా పొరపాటు

వివిధప్రాంతాలమధ్య ఆర్థికాభివృద్ధిలోనూ ఉద్యోగాల పంపిణీలోనూ అసమానతలు కొనసాగినంతవరకూ, ప్రాంతీయ విద్వేషాలు, భాషావివాద రూపంలో వ్యక్తమౌతూనే ఉంటాయి

ఆంధ్ర, పంజాబ్, దక్షిణాదిరాష్ట్రాలే కాక గుజరాత్‌వంటి ఉత్తరాది రాష్ట్రాలుకూడా కోటా పద్ధతి అవసరమని ఇదివరకే తెలియజేశాయి

కేంద్ర ఉద్యోగాలలో కోటా పద్ధతి ప్రాంతీయ భాషలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ ఈరెండు సూత్రాలను కేంద్రం ఆమోదించేటట్లు తాను కృషిచేయగలనని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

జూన్ 1, 2, తేదీలలో జరిగే కాంగ్రెసు కార్యవర్గం, ఈ సమస్య సమగ్రపరిష్కారానికి తోడ్పడేసూచనలను గాక శేషం కేంద్రమంత్రివర్గం ప్రస్తుతం రూపొందించిన బల్లును మాత్రమే అంగీకరించినట్లయితే, తిరిగి చేశంలో, భాషా వివాదం రగుల్కొనడానికి కోడ్పడినట్లవుతుంది.

జాతీయ సమైక్యత అత్యవసరమైన ఈ పరిస్థితులలో భాషా సమస్యపై వివాదాలు రెచ్చగొట్టడం ఎంత ప్రమాదకరమో కేంద్ర ప్రభుత్వ కార్యకర్తలు గుర్తించాలనికోరుతున్నాం

ఇంగ్లీషు సహభాషగా కొనసాగాలి

బెంగ[illegible]

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ భాషా విషయంలో తీవ్ర విభేదాలున్నాయని, ఇంగ్లీషును వెంటనే రద్దు చేయాలి యస్. యస్.సి కోరుతున్నదని, హిందీయేతర ప్రజలు కొనసాగకాలం ఇంగ్లీషు సహభాషగా వుండాలని, ఏ, యస్, ఏ కోరుతున్నదని అన్నారు.

హిందీ,హిందీయేతరమండలాలూగా దేశాన్ని విభజించేవరకుకోహియారాందిపస్.ఎస్.పి. నాయకులు వెళ్లాలని అన్నారు

ప్రతిపక్ష పార్టీలతో బహుసంప్రదింపులు విశ్వాసం విషయంలోనూ తీవ్ర విభేదాలున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీలమధ్య ఐక్యత పొర్వమూకాదు. దాంపనియమూ కాదని పి. యస్, ఏ భావిస్తున్న దన్నారు. సాంఘిక, ఆర్థిక విధానాలలో ప్రత్యామ్నాయపార్టీలు కనీస ప్రాతిపదికపై ఐక్య సంఘటనగా ఏర్పడినా, అది ప్రస్తుత ప్రభుత్వం కంటే ఏకకంగానూ అభివృద్ధి కరమయినదికాదేమో తెలియాలి.

ఒకవేళ అటువంటి ప్రభుత్వం ఏర్పడినా అది మాత్రం స్థిరంగా వుండదని తెలిపారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ సమస్యను గురించి ప్రసావించి అబ్దుల్లా తనని తాను నాశనం చేసుకున్నాడని అన్నారు. కాశ్మీర్ సమస్యను అయన మరింత క్లిష్టం చేశారని అన్నారు.

భారతీయులూ సంకటం చేయడానికి అబ్దుల్లా తిరస్కరించినప్పుడు అయన కవలు ప్యాన్‌పోస్టు ఇవ్వడం ప్రభుత్వం తప్పని విమర్శించారు.

జాతీయ ప్రమోజనాలకు భంగకరమయిన పద్ధతిలో అబ్దుల్లా వ్యవహరించారన్నారు.

దేశాన్ని సౌభాగ్యవంతంచేసిన నెహ్రూజీ

ప్రథమ వర్ధంతి సభలో శ్రీ మీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 28

గత అర్ధశతాబ్ద కాలంలో భారత దేశాన్ని నందిచి నెహ్రూ యెన్నో విధాలుగా సౌభాగ్యవంతం చేశారని శ్రీ వి. కె కృష్ణమీనన్ అన్నారు.

యంగ్ క్రిస్టియన్ సంస్థ వారు నెహ్రూ ప్రథమ వర్ధంతిని ఏర్పాటుచేసిన సందర్భంలో ప్రసంగిస్తూ, శ్రీ మీనన్, లాహోర్ కాంగ్రెసులో చేసిన సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిజ్ఞ -టినుండి దేశాన్ని పండిత నెహ్రూజీ దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించారని. దేశ ఉత్పత్తి ఫలాలను కార్మికులే అనుభవించేలా అయన చేశారని శ్రీ మీనన్ అన్నారు.

నెహ్రూ స్మారక నిధికి బొంబాయి నగర కార్మికుల విరాళం

ఒకరోజు [illegible] ఇవ్వబ[illegible]

బొంబాయి, మే 28

బొంబాయి నగరంలోని వివిధ ట్రేడ్ యూనియన్‌లకు చెందిన కార్మిక నాయకులు నేడిక్కడ నగర కార్మికులను ఒక రోజు పనిచేసి ఒక రోజు కూలిని నెహ్రూ స్మారక నిధికి విరాళంగా ఇవ్వవలసినదిగా కోరారు.

నెహ్రూ స్మారకమందిరం జరుగుతున్న సందర్భంగా పరేల్ పార్కులో బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. ఈ సభలో వివిధ ట్రేడ్‌యూనియన్లకు చెందిన నాయకులు ఉన్నప్పటికీ కార్మికులందా అయా పరిశ్రమల్లో ఆగస్టు 15 న పనిచేసి తమకొచ్చిన వేతనాన్ని నాన్ని నెహ్రూ స్మారకనిధికి విరాళంగా ఇవ్వాలని కార్మిక నాయకులు జనసందోహంగనలో ఉపన్యసిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో శ్రీ యస్.ఎ. డబ్లూర్ (ఎ.ఐ.టి. యు సి.) శ్రీ అబీదాలి జాఫర్‌ఖాన్ (ఐ. యన్ టి. యు. సి) రామన్‌షా (భారతీయ మజదూర్ సంఘ్) మనోహర్ కొట్వాల్ (హిందూమజ్దూర్‌సభ) ఉపన్యసించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శ్రీ వి. పి. నాయక్ పలికి ప్రధానోపన్యాసం కావిస్తూ అవసరమయినప్పుడల్లా తమవంటి కార్మిక వర్గం ముందుకువచ్చి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని, అదే విధంగా నెహ్రూ స్మారకనిధికికూడా కార్మికులు తమవిరాళాల సందివ్వగలరని ఆశిస్తున్నానని అన్నారు.

"కొత్తవస్తువులు పరిందటంద్వారా ఈ నిధికి నేను డబ్బు చేకూరించగలను. అంతే నేను అ పని చేయలేదు కార్మికులనుండి హృదయపూర్వకమైన విరాళాలు రాబట్టాలని నేను కోరుతున్నా"నని అయన అన్నారు.

నెహ్రూ స్మారక నిధికి విరాళాలను ఇవ్వవలసిందిగా కార్మిక నాయకులు విజ్ఞప్తి చేసినందుకు వారిని ముఖ్యమంత్రి అభినందించారు.

తన మంత్రివర్గ సభ్యులు 10 రోజుల వేతనాన్ని ఈ నిధికి సమర్పించాలని ముఖ్యమంత్రి ప్రకటించారు. నెహ్రూస్మారకనిధికి రాష్ట్రంలో రెండుకోట్ల రూపాయలను వసూలుచేయాలని కోటాను నిర్ణయించుకున్నామని అయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక మంత్రి మాట్లాడుతూ నెహ్రూ స్మారకనిధికి ఒక రోజు వేతనాన్ని కార్మికులు విరాళంగా ఇవ్వాలనే నిర్ణయం ఇటీవల కార్మికులు, యజమానుల ప్రతినిధులు జరిపిన సంయుక్త సమావేశంలో తీసుకోవటం జరిగిందని, ఈ నిర్ణయానికి అన్ని కార్మిక సంఘాలు అంగీకరించాయని అన్నారు.

ఢిల్లీలో కార్యక్రమాలు

న్యూఢిల్లీ, మే 25

భారత రిపబ్లిక్‌పై గురించి నెహ్రూకన్న కలలను, నిర్దేశించిన లక్ష్యాలను ప్రచారం చేసినఅళయాలసమనం చేసుకోవటం ద్వారా

భారత ఆర్థిక, సైనికాభివృద్ధికి రష్యా సాయం

ప్రధాని శాస్త్రి పర్యటన ఫలితాలకు శ్రీ వాజ్‌పాయ్ అభినందన

న్యూఢిల్లీ, మే 24

ప్రధానమంత్రి శాస్త్రి సర్వజన భారతపోలియట్ దేశాల సందర్శనాలను ఎటిస్థం చేసిందనీ, తరయుదేశాల సందర్శనాలు ఐక్యజనసార్వభౌమ అవసరం వుందనీ, జనసంఘ నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ అన్నారు.

శ్రీ శాస్త్రి సర్వజనకు అభినందనలు తెలుపుతూ శ్రీ వాజ్‌పాయ్ కడలో జరిగిన సంయుక్తసర్వస్థాయి భారతదేశం పర్యటదేశాల మీద పూర్తిగా అధారపడరాదని అన్నారు. తన అభిప్రాయాన్ని అంటిపెట్టుకొని, భారత దేశం సోవియట్ దేశంలోనూ ఇతర తూర్పు యూరప్ దేశాలలోను పరిపూర్ణ సంబంధాలను పెంపుచేసుకోవాలని అయన అన్నారు.

భారతదేశం, అణ్వస్త్రకాలకు, తన సైనికసంపాదించుకోవడానికి పోలియట్ దేశం నిర్దయాత్మక పాత్రవహించగలదని అయన అన్నారు.

సోవియట్ నాయకులు, శాస్త్రి సర్వజ్ఞుల సంబంధాలు మరింత బలపడగలవని అన్నారు. అంతే కాక అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాలలో భారత - సోవియట్ దేశాలకు అభిప్రాయ భేదాలు వుండకపోవచ్చునని, అయితే, ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో ఉభయ దేశాలకు ఒకే అభిప్రాయ మున్నదనీ, అందుచేత అణ్వస్త్ర యుద్ధ నివారణకు తరయుదు పాటుపడాలని అయన అన్నారు.

భారతదేశ ఆర్థిక విధానాన్ని ప్రశంసిస్తూ, సోవియట్ యూనియన్‌తో దగ్గర సంబంధాలు నెలకొల్పుకోవడానికి ప్రయత్నించడం కలసిందిగా "భారత దేశంలో పుట్టి పెరిగిన దేశాల స్నేహితుడు" శ్రీ వాజ్‌పాయ్ పలకొణ్నారు.

పోర్చుగల్‌లో రచయితల పై దమన నీతి

ఉత్తమ రచనకు బహుమతిని నిర్ణయించడం కూడా నేరమేనట

లిస్బన్, మే 24

అంగోలా జాతీయ విమోచనోద్యమానికి నాయకత్వం వహిస్తున్న ప్రముఖ రచయిత హోవ్ విలియా మాటెస్ డొనాటో రచించిన "ఎన్ ఉండా" అనే నవలకు పోర్చుగీస్ రచయితల సంస్థ ఉత్తమనవల బహుమతిని ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ విషయం పోలీసువారికి తెలిసి పోయింది. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఒకరోజు వేతనాన్ని నెహ్రూ స్మారకనిధికి విరాళంగా ఇవ్వాలని అడుగుతున్నారని శ్రీ ప్రహ్మానందరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఒకరోజు వేతనాన్ని నెహ్రూ స్మారకనిధికి విరాళంగా ఇవ్వగలరని అడిగిస్తున్నామని అన్నారు.

భారత - ఇరాక్ వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మే 24

భారత-ఇరాక్ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అధికార పత్రాలపై నిన్న బాగ్దాద్‌లో సంతకాలు జరిగాయి నిన్నటివరకు ఆ ఒప్పందం అమలులోకి వచ్చింది.

కొత్త రైల్వే మండలం ఏర్పాటు

ఎట్టి ఆటంకమూ లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 10

సికింద్రాబాద్ కేంద్ర స్థానంగా కొత్త రైల్వే మండలం ఏర్పాటు చేయడంలో ఎటువంటి ఆటంకము లేదని అనుకున్న ప్రకారం కొత్త రైల్వే మండలం ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ చెప్పారు

పత్రికా విలేకరులతో అయన మాట్లాడుతూ, కేంద్ర కార్యాలయం తరలాల నిర్మాణానికి తరతరమైన ఎనలంత సొమ్ము మంజూరయినదని, నని అనుకున్న ప్రకారం కొనసాగుతూన్నదని, నని జరిగిన అభివృద్ధిని సమీక్షించవలసిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తాను కోరానని తెలిపాను.

తిరిగి తాను ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర రైల్వే శాఖామంత్రి శ్రీ ఎస్. కె పాటిల్‌ను కలుసుకుని రైల్వే మండలం ప్రారంభోత్సవానికి ముహూర్తం నిర్ణయించుకొని వస్తానని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

వాస్తవ దినమను ఈ కొత్త రైల్వే మండలంలో చేర్చే అనకాశాలేవని అధికారపూర్వకంగా నేడు తెలిసి ది.

దక్షిణ రైల్వేలోని గుంతకల్ డివిజన్‌ను ఈ కొత్త రైల్వే మండలంలో చేర్చి దేనుకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నించగలదని బహుశా దీనికి కొంతకాలం పోయి తర్వాత కొత్త రైల్వేమండలంలో చేర్చే అవకాశం ఏర్పడవచ్చునని తెలుస్తున్నది

కొత్త రైల్వే మండలానికి నీదివరకనా నివేదికలో ఎటువంటి అబ్బ ని వుండకోవడం ముఖ్యమంత్రి చెప్పారు మంత్రి పినిపాటివంటి పత్రికాసంపాదకులు అనుకున్న ప్రకారమనుకుని కొనసాగుతున్నదని. ప్రాజెక్టుపట్ల పని జరుగుతున్నదని పైపరిశ్రమ చేస్తున్నారని అయన తెలిపారు.

మంత్రి పినిపాటివంటి పత్రికాన్ని మూడు నాడుగుమాసాలో సికింద్రాబాద్ నుండి మౌలాలికి విస్తరించి చేయటంవల్ల కొత్త రైల్వేమండలం వారికి కావలసినంత మందిని పుచ్చుకుంగా అభిప్రాయపడి రీడ్ ఇండియా శ్రీ పి. టి మలారెడ్డి ముఖ్యమంత్రికి చెప్పారు.

కోటాపద్ధతిపైఉద్యోగాలు

జూన్ ఒకటి, రెండు తేదీల్లో ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశలో రాష్ట్రాలకు కోటాపద్ధతిపై ఉద్యోగాల ఇవ్వాలన్న విషయాన్ని తాను నొక్కి చెప్పగలనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య కోటాపద్ధతిపై ఉద్యోగాలు ఇచ్చినందువల్ల జాతీయ సమైక్యతకు విఘాతం ఏర్పడుతుందని, ప్రతిపక్షాలు వాటిల్లుతుందని జరగదని అన్నారు.

కేంద్ర ఉద్యోగాల సందర్భంలో పర్యవేక్షించే పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు. ప్రాంతీయ భాషలలో జరిపేందుకు ప్రోత్సహిస్తామని తాను కోరగలనని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ పరీక్షలు ప్రాంతీయ భాషలలో జరిపినట్లయితే ప్రాంతీయులకు ప్రోత్సాహం లభించి, అని అభివృద్ధికి దగుననని అయన అన్నారు.

రాష్ట్రాలలో తెలుగుభాషాభివృద్ధికి కృషి జరుగుతున్నదని చెప్పారు.

జీతాల స్కేలు

కార్మిక సహాయాన్ని పెంచనే ప్రకటించాలన్న ఎన్. జి. వోల కోర్కెను గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తావించి, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల విజ్ఞప్తి మేరకు పే కమిషన్ విషయమందరినీ ఎన్నో సార్లు విపినారు చేయవలసి వున్నదని అన్నారు. పేకమిషన్ విపారను చేయనంతవరకు, ప్రభుత్వం ఎట్టి కార్మిక సహాయాన్ని ప్రకటించజాలదని అయన వివరించారు.

ఇతర రాష్ట్రాలలోని ప్రభుత్వోద్యోగుల జీతాల స్కేళ్ళకు తమ జీతాల స్కేళ్ళకు సమన్యాయ వ్యత్యాసాల గురించి, పూర్తి మాట్లాడినందువల్ల ప్రయోజనం లేదని రాష్ట్రానికి మైనూరు రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో పనిచేసే ఉద్యోగస్థులకంటె ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థలలో పనిచేసే ఉద్యోగస్థుల జీతాలు మెరుగుగా వున్నాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు

గత కొద్ది నెలలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

వస్త్రము, నూనె, మిరపకాయల ధరలు పెరిగిన విషయం పత్రికా విలేకరులు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకొనిరాగా, ఎస్. జి. వోలు గతంలోని ధరలను, ప్రస్తుతంవున్న ధరలను తమ మెమోరాండంలో పొందుపరిచి పే కమిషన్‌కు నివేదించారని, ఆ విషయం పే కమిషన్ పరిశీలిస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నెహ్రూ స్మారక నిధి

నెహ్రూ స్మారకనిధికి ఒకకోటి 80 లక్షల రూపాయలు వసూలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోటాలు ఇంకా నిర్ణయకాలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఒకరోజు వేతనాన్ని నెహ్రూ స్మారకనిధికి విరాళంగా ఇవ్వగలరని అడిగిస్తున్నామని అన్నారు.

అధికార భాషాచట్టం సవరణ సమస్య

కాంగ్రెస్ కార్యవర్గానికి నివేదించడానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 24

ఇంగ్లీషు వినియోగాన్ని కొనసాగించే విషయమై హిందీ భాషేతర ప్రజలకు వెహూ యిచ్చిన హామీలకు చట్టబద్ధ రూపం కల్పించటానికిగాను అధికార భాషాచట్టాన్ని సవరించటానికి తన ఉపసంహరం చేసిన సిఫారసులను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును కూడా కేంద్ర మంత్రివర్గం నేటి సమావేశంలో పరిశీలించింది.

ఇంగ్లీషు వినియోగం అవసరంలేదని హిందీ భాషేతర రాష్ట్రాల శాసనసభలన్నీ తీర్మానించే వరకూ మూడింట రెండు వంతుల మెజారిటీతో పార్లమెంటు కూడా దీనిని ఆమోదించేవరకు హిందీ భాషాసామ్రాజ్యం, కేంద్ర ప్రభుత్వం హిందీయేతర రాష్ట్రాలతో ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలన్నది ఈ ముసాయిదా బిల్లులో ప్రధానాంశం. దీన్నిబట్టి కేంద్ర ప్రభుత్వంతో తమ ఉత్తర ప్రత్యుత్తరాలను కేవలం హిందీలోనే జరపటానికి హిందీ భాషా రాష్ట్రాలకు అనుమతి ఇవ్వబడగలదని కూడా పత్రికలు పుకారు పుట్టిస్తున్నది.

భాషాసమస్యపై మంత్రివర్గ తీర్మానంపై సిఫారసులపై కేంద్రమంత్రివర్గం నేటి సమావేశంలో వెలువరించిన అభిప్రాయాలు జూన్ 1, 2 తారీఖులలో ఢిల్లీలో సమావేశం కానున్న కాంగ్రెసు కార్యవర్గం పరిశీలనకు ప్రతిపాదించటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ కార్యవర్గ సమావేశానికి వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా అహ్వానింపబడ్డారు

కేంద్ర మంత్రివర్గం నేటి సమావేశంలో ఈ సమస్యపై మొత్తంమీద ఆమోదం తెలిపిన ఉపసంహరం సిఫారసులకు సంబంధించిన వివిధ అంశాలపైన వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది. రాష్ట్రాలలో జరిపే ఈ సంప్రదింపులు. కాంగ్రెసు కార్యవర్గం చేయగల సిఫారసులకు దృష్టిలో వుంచుకొని కేంద్ర ప్రభుత్వం అధికార భాషా చట్టాన్ని సవరించే బిల్లుపై తుది నిర్ణయం తీసుకుంటుంది.

హిందీ తమపై బలవంతంగా రుద్దబడనే విషయం పట్ల కేంద్రప్రభుత్వం సంతృప్తిచెందిన ఈ సవరణ బిల్లు దాదాపు అర్థించబడిన హామీలను ఇస్తున్నప్పటికీ, కేంద్ర పరిపాలన వ్యవహారాలలో దీనివల్ల కొన్ని అవాంతరాలు పరిణామాలు సంభవించవచ్చు. ఈ సవరణ బిల్లు. ప్రకారం హిందీ భాషా రాష్ట్రాలు హిందీలో కేంద్రప్రభుత్వానికి నివేదికలకు వాటి ఇంగ్లీషు తర్జుమాలను జతపరచాల్సిన నిర్బంధం ఏమీ లేదు. దీనివల్ల హిందీ భాషా రాష్ట్రాలలో పనిచేసే వేలాది హిందీ భాషేతర ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. హిందీ భాషారాష్ట్రాలు కేంద్రానికి హిందీలో వ్రాసే లేఖలను త్వరితంగా పరిష్కరించటానికి గాను దాదిరోజు ఇంగ్లీషు తర్జుమాలను కూడా జతపరచవలసినందున హిందీ భాషారాష్ట్రాలను కోరగలమని నెహ్రూ, హోంమంత్రి నందాలు లోగడ ఇచ్చిన హామీలకు ఈ పై పద్ధతి విరుద్ధమైనదికూడా. పార్లమెంటు తర్జుమాలు నోట్ పేపర్లు తర్జుమాలు, పత్రికా ప్రకటనలు, పార్లమెంటు అనుమతి కోరూ పొందిందడబడే బిలందనావశ్రీందట బిర్జేకంబడిన ఇతర వాటికి మాత్రమే, ఇంగ్లీషు నిర్బంధం వర్తించేటట్లు బిల్లులో పొందుపరచిన విషయం కూడా, హిందీ భాషేతర ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుంది. బిల్లులో పొందుపరిచిన ఈ అంశాలమోక్కుఅర్థంయేమనేదేమంటే ఇతర వ్యవహారాలన్నింటా హిందీ వినియోగాన్ని అనుమతించటమనే చెప్పవలసివస్తుంది.

పార్లమెంటు కార్యకలాపాల నిర్వహణలో హిందీ, ఇంగ్లీషు భాషల రెండింటిని వినియోగించటానికి సవరణ బిల్లులో సంకల్పించారు. అయితే పార్లమెంటు మూడింట రెండువంతుల మెజారిటీతో ఆమోదం తెలిపినప్పుడు, పార్లమెంటు కార్యకలాపాలను పూర్తిగా హిందీలో నిర్వహించటానికి అనుమతించటం జరిగింది. దీనికి పార్లమెంటు ఉభయ సభలలోను హాజరైన సభ్యులలో ఓటింగు జరగాలి అయితే ఈ ఏర్పాటును హిందీయేతర రాష్ట్రాలవారు ఏవిధంగా అంగీకరిస్తారో వేచి చూడవలసివుంది. పార్లమెంటులోని తమ ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందికలగకుండా కట్టుదిట్టమైన రాజ్యాంగబద్ధమైన ఏర్పాట్లు చేయాలని హిందీయేతర రాష్ట్రాలవారు కోరవచ్చు.

గతంలో తెలియజేసిన ప్రకారం మ్రిస్ట్రీ కోర్టులోను, హైకోర్టులలోను ఇంగ్లీషు వినియోగం ఎట్టిఅటుకటు లేకుండా నిరవధికంగా కొనసాగుతుంది.

భాషా సమస్యపై జనవరూ లో తర్కబద్ధ తీరుకొనవలసిన అవసరంలేని ఇతర అంశాలపై మంత్రివర్గ ఉపసంహరం చేసిన ప్రధాన సిఫారసులను కూడా కేంద్రమంత్రివర్గం నేటి ఉమ్మడిసమావేశంలో అంగీకరించింది.

కేంద్ర మంత్రివర్గం అంగీకరించిన ఇతర సిఫారసులు ఇవి: (1) కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఇంగ్లీషులో నిర్వహించాలి (2) భారత దేశమంతటా వికలాంగరి విద్యార్థులు దరఖాస్తులు పంపిగా పాటించడం (3) కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో హిందీ భాషాజ్ఞానం తప్పనిసరిగా అవసరమని ఇతరులకు పోర్కొనవలసినదుమని కొన్ని ప్రత్యేకమైన ఉద్యోగాలకు, దాని అవసరం గుర్తించాలి. (4) హిందీ భాషాభివృద్ధికి, పనిచేసే సంబంధాలు తెగిపోయాయి

హిందీ భాషా ప్రచారానికి ప్రాంతీయ భాషల ప్రోత్సాహానికి కార్యక్రమాలు రూపొందించండి

అధికార భాషా చట్టం సవరణ బిల్లును ఆమోదించడం తోపాటు, పార్లమెంటు ఈ చర్యలకు ఆమోదం తెలుపుతూ తీర్మానించవలసివుంది

విజయవాడ 24వ వార్షిక యువజన మహాసభ

విజయవాడ, మే 26

